ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
* terms and conditions apply
No Monthly Targets
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
No Monthly Targets
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com

శనివారం 22-11-2025 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :172 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యే..

### సీఎం మార్పుపై ప్రచారానికి డీకే శివకుమార్ తెర



కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పు ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యమంత్రిగా ఐదేళ్లూ సిద్ధరామయ్యే కొనసాగుతారని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పష్టం చేశారు. తామంతా ఆయనకు సహకరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు 'ఎక్స్' పోస్ట్‌తో క్లారిటీ ఇచ్చారు. (%ఖుతీఅఖ్ఖుఖు చీవఘం)
"మొత్తం 140 మంది శాసనసభ్యులు నా ఎమ్మెల్యేలే. గ్రూప్‌లు కట్టడం నా రక్తంలోనే లేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని సీఎం నిర్ణయించారు. మంత్రి కావాలని ప్రతిఒక్కరూ కోరుకుంటారు. ఈ క్రమంలోనే దిల్లీలోని హైకమాండ్‌తో వారు సమావేశం అవడం సాధారణమే.

పేజి 2లో ▶

## మమత లేఖ..

### ఎక్స్ వేదికగా అమిత్‌షా కౌంటర్



2లో

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు లేఖ రాసి, SIR కార్యక్రమాన్ని నిలిపివేయాలని

- మమత ఆరోపణలు: తమ రాష్ట్రంలో SIR అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని, సరైన ప్రణాళిక, సమాచారం లేకుండా అధికారులు, పౌరులపై రుద్దుతున్నారని ఆరోపించారు.
- బలహీన ప్రాతిపదిక: బూత్ స్థాయి అధికారులు పని వేళల్లో ఓటర్లను కలవడం అసాధ్యమని, ఈ కసరత్తు బలహీన ప్రాతిపదికన సాగుతోందని మమత పేర్కొన్నారు.

## హైదరాబాద్ చేరుకునన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి

ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్, తదితరులు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.





4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది.

## స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు

నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది .



## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

- వరాహస్వామి దర్శనం
- ఆలయ అధికారుల స్వాగతం
- మంత్రితో కలిసి దర్శనం
- వేదాశీర్వచనం, తీర్థప్రసాదాల అందజేత

**తిరుమల, నవంబర్ 21 (సదా మీకోసం) :** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం ఉదయం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. పద్మావతి విశ్రాంతి భవనం నుంచి బయలుదేరి సంప్రదాయం ప్రకారం ముందుగా భూవరాహస్వామిని దర్శించుకున్నారు.

పేజి 2లో

## ఐబొమ్మ రవిపై 5 కేసులు నమోదు




2లో..

## దేశం గర్వించదగ్గ ఫిల్మ్ ఇండస్ట్రీ తెలంగాణలో ఉంది: గవర్నర్




హైదరాబాద్: ప్రసాద్ ఐమ్యాక్స్‌లో ఫిల్మ్ ఫెస్టివల్‌ను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ నార్త్ఈస్ట్ కనెక్ట్‌లో భాగంగా రెండు రోజుల పాటు ఈ ఫెస్టివల్ జరగనుంది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ఈశాన్య రాష్ట్రాలు చాలా వైవిధ్యంతో కూడుకున్నవని అన్నారు. మణిపుర్, అస్సాంలో మంచి ఫిల్మ్ మేకర్స్ ఉన్నారని పేర్కొన్నారు. దేశం గర్వించదగ్గ ఇండస్ట్రీ తెలంగాణలో ఉందని కొనియాడారు.

## నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు : కేటీఆర్



2లో

ఫార్ములా-ఈ కార్ కేసులో మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అనుమతించిన విషయం తెలిసిందే.

## నిజాలను నిర్భయంగా రాయండి: పొన్నం ప్రభాకర్ గౌడ్, రవాణా శాఖ మంత్రి

**ఇది కద నిజం, హైదరాబాద్:**




ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలనే లక్ష్యంగా ముందుకు వస్తున్న "ఇది కద నిజం" దినపత్రిక నూతన లోగోను తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు.లోగో ఆవిష్కరణ అనంతరం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడం మీడియా యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరేలా చేయడం ఎంత ముఖ్యమో, అదే విధంగా ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, అన్యాయాలు, అక్రమాలు కూడా సమయానుకూలంగా వెలుగులోకి తేవడం కూడా అంతే అవసరమని అన్నారు. "వార్తలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వంతెనలా పని చేయాలి. మీడియా ధైర్యంగా, నిజాలను తగ్గించకుండా, తగ్గకుండా, ఎలాంటి ఒత్తిళ్లకూ లొంగకుండా ప్రజలకు నిజాన్ని అందించాలి. అదే ప్రజాస్వామ్య బలం" అని అన్నారు. సమాజం ముందు జర్నలిజం ఒక బాధ్యతగా, సేవగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. "ఇది కద నిజం" దినపత్రిక ప్రజల సమస్యలను నిజాయితీగా ప్రతిబింబిస్తుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమం ముగింపులో దినపత్రిక ప్రతినిధులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

## పీకే జీరో నుంచి హీరో కాగలడా

అధునాతన సామాజిక మాధ్యమాల యుగం మనది. మేధాపరమైన చర్చ కంటే– ఒక చిన్న, పదునైన సౌండ్‌బైట్ అత్యంత ప్రభావశీలంగా ఉంటుంది. కనుకనే బిహార్‌లో ఓట్ల లెక్కింపు రోజున, సంచలనాత్మక ఫలితాలపై నా వార్తా వ్యాఖ్య ప్రారంభమవనున్నదని సూచిస్తూ నేను చేసిన ఒక వ్యాఖ్యకు సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి వెన్వెంటనే వైరల్ అయింది. బిహార్ ప్రజాస్వామ్య పోరులో హీరోగా ప్రభవించవలసిన జన్‌సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ జీరోగా ఉండిపోయాడనేదే నేను చేసిన వ్యాఖ్య. అవును, ఆ వ్యూహ శూరుడు విజయ శూన్యుడుగా మిగిలిపోయాడు మరి. 2014 సార్వత్రక ఎన్నికలలో నరేంద్ర మోదీ ప్రచార వ్యూహాలను రచించి, పీకేగా భారతీయ జనతా పార్టీ శ్రేణులలో ఆదరాభిమానాలు పొందిన ప్రతిభాశాలి ప్రశాంత్ కిశోర్. మోదీ కొలువును వీడి, సొంత మార్గంలో ముందుకు సాగిన అదే పీకే, బిహార్‌లో తనకొక రాజకీయ భవిష్యత్తును నిర్మించుకునేందుకు తొలిసారి ప్రయత్నించి, ఘోరంగా విఫలమవడం బీజేపీ శ్రేణులను అమితంగా ఆనందభరితులను చేసింది. అదలావుంచితే పీకే పరాజయంపై నా వ్యాఖ్య ఆయన మద్దతుదారులకు ఏ మాత్రమూ నచ్చలేదు. నాపై కొండెత్తున మండిపడ్డారు. నేనా వ్యాఖ్యను ఎటువంటి దురుద్దేశంతోనూ చేయలేదు. ఇది స్పష్టం. పీకే అభిమానులు నన్ను తప్పుగా అర్థం చేసుకున్నారు. వివిధ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించి, వాటి విజయాలకు కారకుడైన ఈ ప్రతిభాశాలి, రాజకీయ నాయకుడుగా పరిణమించిన తరువాత ఆయన భవిష్యత్తుపై మీడియాలో అనేక ఊహాగానాలు సాగాయి. అంతిమంగా బిహార్ ఓటర్లు తమ తీర్పు చెప్పారు: జన్‌సురాజ్ పార్టీ ఒక్క సీటూ గెలుచుకోలేదు. కేవలం 3.4 శాతం ఓట్లు మాత్రమే కైవసం చేసుకోగలిగింది. ఈ నేపథ్యంలో అడగవలసిన సమంజసమైన ప్రశ్న: ఎన్నికల రాజకీయాలలో ఆయనకు తొట్టతొలుతనే విజయం ఎందుకు లభించలేదు? రాజకీయ నాయకుడుగా భవిష్యత్తు లేని వ్యక్తి అని పీకే గురించి ఒక నిశ్చిత అభిప్రాయానికి రావడం సరైన విషయమేనా?మన దేశంలో శీఘ్రంగా అధికారానికి రాగల ఒక కొత్త రాజకీయ పార్టీని నెలకొల్పడమనేది చాలా కష్టం. ఇటీవలి కాలంలో అటువంటి సాఫల్యాన్ని సాధించిన అసాధ్యుడు అరవింద్ కేజ్రీవాల్. ఆమ్ ఆద్మీ పార్టీని ప్రారంభించిన కొద్ది నెలల్లోనే ఆయన ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించగలిగారు. ఆ తరువాత పంజాబ్‌లో సైతం తన పార్టీకి అధికారాన్ని సాధించగలిగారు. ‘అవినీతిపై భారత్ పోరు’ ఉద్యమంలో కీలక పాత్ర వహించడం ద్వారా ఆమ్‌ఆద్మీ పార్టీ ఢిల్లీలో అధికారాన్ని సాధించుకున్నది. పంజాబ్‌లో అకాలీదళ్%–% బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనపై తీవ్ర అసంతృప్తికి లోనైన సిక్కు ఓటర్లు ఆమ్‌ఆద్మీ పార్టీకి పట్టంగట్టారు. పంజాబ్‌లో అధికారానికి వచ్చే నాటికే ఆమ్‌ఆద్మీ పార్టీ యశో కాంతులు మసకబారాయి. మరిన్ని రాష్ట్రాలలో ఆ పార్టీ విస్తరణ, అధికార సాధన అసాధ్యమైపోయింది. గత శతాబ్ది తుది దశకాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి రామారావు అనితర సాధ్యమైన రాజకీయ చరిత్ర సృష్టించారు. అదే కాలంలో అసోంలో వలసకారుల వ్యతిరేక ఉద్యమం నిర్వహించిన విద్యార్థులు ‘అసోం గణ పరిషత్’ అనే రాజకీయ పార్టీని స్థాపించి అధికారానికి వచ్చారు. అయితే వారి అధికార వెలుగులు ఎంతో కాలం ప్రకాశించలేదు.

ఆ తరహా విజయాలు సాధించడం ప్రశాంత్ కిశోర్‌కు అసాధ్యం. ఎందుకని? సామాజిక జీవితంలోను, రాజకీయ వ్యవహారాలలోను కుల అనుబంధాలే ప్రథమ గణ్యత పొందే బిహార్ ఆయన రాజకీయ కర్మక్షేత్రం కావడమే. 2024లో గాంధీ జయంతి రోజున జన్‌సురాజ్ పార్టీని నెలకొల్పిన క్షణం నుంచి 2025 అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసేదాకా ప్రశాంత్ కిశోర్ ప్రజల మధ్యే ఉంటూ వచ్చారు. బిహార్ నలుమూలలా పల్లె పల్లెనూ ఆయన సందర్శించారు. ప్రజలతో సంభాషిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే వాటినెలా పరిష్కరిస్తుందో ఓటర్లకు ఓర్పుతో, నేర్పుగా వివరించారు. సకల సామాజిక వర్గాలకు ఆమోదయోగ్యమయ్యే రీతిలో జన్‌సురాజ్‌ను నిర్మించేందుకు ప్రాధాన్యమిచ్చారు.

నిజానికి ఆయన రాజకీయ పార్టీలకు ఎన్నికల వ్యూహాలను రూపొందించే వృత్తిలోనే కొనసాగి ఉంటే మరింతగా కోటీశ్వరుడు అయివుండేవారు. అయినా రాజకీయాలలోకి ప్రవేశించారు. వ్యక్తిగత ఆకాంక్ష, విజయగర్వాతిశయం, చిక్కులను ఎదుర్కొనే తెగువ.. కారణం ఏదైతేనేమి పీకే రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అదీ ఒక అసాధారణ మార్గంలో. ఎనలేని ఆత్మవిశ్వాసంతో ‘జన్‌సురాజ్’ను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు సాహసించారు. ఎంతో శ్రమించారు. ప్రజల ఆదరాభిమానాలను విశేషంగా సముపార్జించుకున్నారు. ప్చ్.. వాటిని ఓట్లుగా మార్చుకోవడంలో విఫలమయ్యారు. ఓట్లు డిజిటల్ విశ్వం నుంచి ఊడిపడవు. వీధులలో విశ్వసనీయత పొందితేనే అవి లభ్యమవుతాయి. అందుకు ప్రజల నమ్మకం పొందాలి. బహుజన్ సమాజ్ పార్టీని నెలకొల్పిన కాన్షీరామ్ శక్తిమంతుడు అయినప్పటికీ దేశ రాజకీయాలపై తనదైన ముద్ర వేసేందుకు ఆయనకు చాలా కాలం పట్టింది. ఆయన ఒకసారి సుప్రసిద్ధంగా ఇలా చెప్పారు: ‘మొదటి ఎన్నికను ఓడిపోవడానికి పోరాడాను, ఇతరులను ఓడించడానికి రెండోదాన్ని పోరాడాను, మూడోది విజయం సాధించేందుకు పోరాడాను’. మంచి రోజుల్లోను, చెడ్డ రోజుల్లోను ఒక రాజకీయ పార్టీని నడిపే కష్టతరమైన కర్తవ్యాన్ని ఎలా నిర్వహించాలన్నదే కాన్షీరామ్ మాటల సారాంశం. బీఎస్పీ వ్యవస్థాపకుడు అభివృద్ధిపరిచిన కులాధారిత ప్రజాసమీకరణ వ్యూహాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నించారు. అందుకు సామాజిక మాధ్యమాల్లో భారీ స్థాయిలో ప్రచారం చేయడం ద్వారా ఓటర్ల మద్దతును, ముఖ్యంగా బిహార్ సమాజంలో అత్యధిక సంఖ్యలో ఉన్న యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు పీకే ప్రయత్నించారు. ప్రశాంత్ కిశోర్ రాజకీయాల పట్ల అశేష జనులు ఆకర్షితులయ్యారు, సందేహం లేదు. అయితే ఆయనకు కులపరమైన గుర్తింపు లేదు. సంస్థాగత బలమూ లేదు. ప్రజల ఆదరాభిమానాలను మరింతగా సంఘటితం చేసుకునేందుకు అవసరమయ్యే పటిష్ఠమైన పార్టీ యంత్రాంగం ఆయనకు లేకపోయింది.

అరవింద్ కేజ్రీవాల్ తన పార్టీని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు యువ స్వచ్ఛంద కార్యకర్తలపై ఆధారపడినట్లుగానే పీకే సైతం యువ కార్యకర్తల ఆలంబనతో జన్‌సురాజ్‌ను ఒక సువ్యవస్థిత రాజకీయ సంస్థగా నిర్మించేందుకు ప్రయత్నించారు. ఒక వ్యవస్థాగత వ్యతిరేకిగా ప్రజల మనసుల్లో నిలిచేందుకు ఆరాటపడ్డారు. బిహార్‌లో దశాబ్దాలుగా అధికారం చెలాయిస్తున్న నితీశ్‌కుమార్, లాలూప్రసాద్ యాదవ్ కుటుంబంపై ప్రజల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తిని తనకు అనుకూలంగా మలుచుకునేందుకు పీకే కృషి చేశారు.

పీకే తన విమర్శనాస్త్రాలను నితీశ్, లాలూ పార్టీలపై పెద్ద ఎత్తున ఎక్కుపెట్టారు. అయితే ఓట్ల సాధనలో వాటి శక్తి పరిమితమైనదే. బిహార్‌లో రెండు ప్రధాన కూటముల (ఎన్డీఏ, ఎమ్‌జీబీ)కు కలిపి మొత్తం ఓట్ల వాటా ఇంచుమించు 80శాతం మేరకు ఉన్నది. కులపరమైన అనుబంధాల ఆలంబనతోనే వాటికీ బలం చేకూరింది. మరి కొత్తగా ప్రవేశించిన రాజకీయ నాయకుడు ఎవరైనా నిలదొక్కుకోవాలంటే ఈ కులపరమైన అనుబంధాలను ఛేదించవలసి ఉన్నది. ‘బిహార్ ఫస్ట్’ అనే ఆకర్షణీయమైన నినాదం ఎంతమాత్రమూ పనిచేయదు.. ఎందుకని? బిహారీ ఉప జాతీయవాదం కంటే కుల గుర్తింపులు బలంగా ఉండడమే (బిహార్‌లో ఏకీకృత సాంస్కృతిక, భాషా గుర్తింపు లేదు. ఉమ్మడి గుర్తింపు భావాన్ని సృష్టించడానికి ఛత్ పూజ పండుగ లేదా మధుబని పెయింటింగ్‌ల వంటి సాంస్కృతిక చిహ్నాలను ప్రోత్సహించినా ఆశించిన ఫలితాలు సమకూరలేదు). ఓటు వేయవచ్చేసరికి ప్రతి బిహారీ కూడా కుల గుర్తింపునకు ప్రాధాన్యమివ్వడం పరిపాటి. ఎన్నికల ఫలితాలతో ప్రశాంత్ కిశోర్‌కు ఈ కఠోర వాస్తవం అవగతమయి ఉంటుంది.

‘యువ’ ఓటర్లే తాను ఆశిస్తున్న మౌలిక మార్పుకు దోహదం చేస్తారని ప్రశాంత్ కిశోర్ భావించారు. బిహార్ ఓటర్లలో 22శాతం మంది 18 నుంచి 29 సంవత్సరాల మధ్య వయసులో ఉన్నవారే. అయితే ఇంతకంటే చాలా పెద్ద సంఖ్యలో ఉన్న ఓటర్లు మహిళలు. మన ఎన్నికలలో జయాపజయాలకు వీరే నిజమైన నిర్ణయాత్మక శక్తులు

## నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఫార్ములా–ఈ కార్ కేసులో మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (%ఖు=%) ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అనుమతించిన విషయం తెలిసిందే. దీనిపై కేటీఆర్ స్పందించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు.

**లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం..**

“ఈ కేసులో ఏమీ లేదన్న విషయం అందరికీ తెలుసు. నన్ను అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వం చేయదు. ఫార్ములా–ఈ కార్ కేసులో తప్పు చేయలేదని వంద సార్లు చెప్పా. లై డిటెక్టర్ పరీక్షకు కూడా సిద్ధం. రాష్ట్రంలో కాంగ్రెస్, భాజపా జాయింట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తోంది. దేశంలోనే ఇంత అక్రమ బంధం ఎక్కడా ఉండదు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే పరువు పోతుందని రాజీనామాకు అవకాశం ఇస్తున్నారు. దానం నాగేందర్‌తో రాజీనామా చేయిస్తారు. దానంతో రాజీనామా చేయిస్తామని మావాళ్లతో అన్నారు. సాంకేతిక సాకులతో కడియం శ్రీహరిని కాపాడే అవకాశం ఉందేమోనని చూస్తున్నారు” అని కేటీఆర్ అన్నారు.

**పెద్ద భూకుంభకోణానికి తెరలేపారు..**

“పదేళ్లు నేను మంత్రిగా ఉన్నప్పుడు భూముల కోసం చాలా మంది వచ్చారు. డబ్బులు ఇస్తామన్నా కూడా భూమార్పిడికి మేం అంగీకరించలేదు. ఇవాళ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పెద్ద భూకుంభకోణానికి తెరలేపింది. దీనికి కేబినెట్‌లో ఆమోదం తెలిపారు. అజమాబాద్ భూముల క్రమబద్ధీకరణకు చట్టం తీసుకొచ్చాం. వంద శాతం రుసుముతో క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చాం. ఇతరుల చేతిలో ఉంటే 200 శాతం రుసుము పెట్టాం. ప్రభుత్వం ఇప్పుడు చౌకగా భూములు కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంది. 9,292 ఎకరాలు ఎవరి సొత్తు అని సంతర్పణ చేస్తున్నారు?ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. 30 శాతం డబ్బులు చెల్లిస్తే క్రమబద్ధీకరణ చేస్తామంటున్నారు.

భూముల విషయంలో న్యాయ పోరాటం చేస్తాం. కొనేవారు కూడా చిక్కుల్లో పడతారు జాగ్రత్త. భవిష్యత్‌లో వచ్చేది మా ప్రభుత్వమే. రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలో చిక్కితే కొనుగోలుదారులు నష్టపోతారు. %దీ=హా% హయాంలో ఇలాంటివి ఎప్పుడూ చేయలేదు. అధికారంలోకి వచ్చాక బాధ్యులను వదిలిపెట్టబోం. ఇది రూ.5 లక్షల కోట్ల విలువైన భూకుంభకోణం. రూ.50 వేల కోట్లు వెనకేసుకోవాలని రేవంత్ చూస్తున్నారు. భాజపా నేతలు కూడా ఈ భూకుంభకోణాన్ని అడ్డుకోవాలి” అని కేటీఆర్ అన్నారు.

## ఐబొమ్మ రవిపై 5 కేసులు నమోదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సినిమాల పైరసీ వ్యవహారంలో ఐబొమ్మ రవిపై పోలీసులు 5 కేసులు నమోదు చేశారు. పైరసీ సెల్ ఇచ్చిన ఫిర్యాదుతో ఒక కేసు నమోద చేయగా.. ప్రస్తుతం ఈ కేసులో అతడిని పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. బెట్టింగ్ యాప్ ప్రమోషనల్ వ్యవహారంలో కూడా ఇతడిపై కేసు నమోదైంది. సినీ దర్శకులు ఇచ్చిన ఫిర్యాదులపై కూడా కేసులు నమోదయ్యాయి.

మరోవైపు ఐదు రోజుల కస్టడీలో భాగంగా రెండో రోజు ఐబొమ్మ రవిని సైబర్ క్రైమ్ పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పైరసీ వ్యవహారంలో అతడికి ఎవరు సహకరించారు..? అతడి వెనక ఎవరెవరు ఉన్నారు..? లేదా ఒక్కడే ఈ వ్యవహారం నడిపాడా..? ఇలా పలు కోణాల్లో పోలీసులు విచారిస్తున్నారు. అతడికి సాంకేతిక సహకారం ఎవరు ఇచ్చారన్న విషయంపై కూడా లోతుగా ఆరా తీస్తున్నారు.

## 122 రైల్వేస్టేషన్లలో స్విగ్గీ ‘ఫుడ్ ఆన్ ట్రైన్’ సేవలు




ముంబయి: స్విగ్గీ తన ‘ఫుడ్ ఆన్ ట్రైన్’ సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా 122 స్టేషన్లలో ఈ సర్వీస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ప్రయాణికుల నుంచి మంచి స్పందన రావడంతో ఈ సేవలను మరిన్ని స్టేషన్లకు విస్తరించినట్లు పేర్కొంది. ఇప్పటి వరకు 24 గంటల ముందే ఇచ్చే ప్రీ–ఆర్డర్ సదుపాయాన్ని ఇప్పుడు 96 గంటలకు.. అంటే 4 రోజులకు పెంచింది. దీంతో కస్టమర్లు ప్రయాణానికి ముందే తమకు నచ్చిన ఆహారాన్ని ఆర్డర్ చేసుకోవచ్చని స్విగ్గీ తెలిపింది.

గూగుల్ ‘నానో బనానా ప్రో’.. క్షణాల్లోనే స్టూడియో స్థాయి విజువల్స్

కొత్తగా ఆంధ్రప్రదేశ్‌లో అనంతపురం, తమిళనాడులో మధురై, రాజస్థాన్‌లో అల్వార్, కేరళలో కోజికోడ్, ఒడిశాలో ఖుర్దా రోడ్, కర్ణాటకలో యశ్వంత్‌పుర్, ఉత్తర్‌ప్రదేశ్‌లో గోండా తదితర స్టేషన్లను చేర్చారు. ఇటీవల పండగ సీజన్‌లో ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభించిందని కంపెనీ తెలిపింది. ‘122 స్టేషన్ల వరకు మా నెట్‌వర్క్ పెంచడంతో పాటు ప్రీ–బుకింగ్ విండోను 4 రోజులకు పెంచాం. దీంతో ప్రయాణికులు ముందుగానే ప్లాన్ చేసుకుని స్థానిక రుచులను ఆనందించే ఆస్కారం ఉంటుంది’ అని స్విగ్గీ ఫుడ్ స్ట్రాటజీ, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, కొత్త ఆవిష్కరణల వైస్ ప్రెసిడెంట్ దీపక్ మాలో ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్పీకర్‌ను కలిసిన కడియం శ్రీహరి



హైదరాబాద్: ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిశారు. ఈ నెల 23 లోపు పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన కలిశారు.

పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు.

గత ఆగస్టులో ఫిర్యాదులొచ్చిన 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు జారీ చేశారు. వారిలో దానం, కడియం మినహా మిగిలిన ఎనిమిది మంది తమ సమాధానాలను అఫిడవిట్ రూపంలో అసెంబ్లీ కార్యదర్శికి దాఖలు చేశారు.

## మమత లేఖ..

## ఎక్స్ వేదికగా అమిత్‌షా కౌంటర్

మొదటి పేజీ తరువాయి

**బీజేపీ ప్రతిస్పందన: మమత మోసపూరితంగా సృష్టించుకున్న ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే ఆరాటపడుతున్నారని, నాటకీయతకు దిగుతున్నారని బీజేపీ విమర్శించింది.**

కొన్ని రాష్ట్రాలు చొరబాటుదారుల్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నాయని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా విమర్శించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిలిపివేయాలంటూ వస్తోన్న డిమాండ్ల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.“చొరబాటుదారుల్ని అడ్డుకోవడం దేశ భద్రతకు ఎంతో కీలకం. అంతేగాకుండా దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించేందుకు ఆ చొరబాట్లను నిరోధించాల్సిన అవసరం ఉంది. కొన్ని రాజకీయ పార్టీలు వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయి. అందుకే ఎన్నికల సంఘం చేపట్టిన సమగ్ర సవరణను వ్యతిరేకిస్తున్నాయి” అని అమిత్ షా (%హూఎ్ణ రాష్ట్రుష్ట్ర%) ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. అయితే ఇక్కడ ఏ పార్టీ, రాష్ట్రం పేరును ఆయన ప్రస్తావించలేదు. కానీ.. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌కు లేఖ రాసిన నేపథ్యంలోనే భాజపా అగ్రనేత నుంచి స్పందన రావడం గమనార్హం.

ఎక్కడ కృషి ఉంటుందో.. అక్కడే ఫలితం: డీకే పోస్ట్‌కు అర్థమేంటో..?

ఇక తాను రాసిన లేఖలో ఎస్ఐఆర్ గురించి మమత విమర్శలు చేశారు. ఆ సవరణ తమ రాష్ట్రంలో అరాచకంగా, బలవంతంగా, ప్రమాదకరంగా సాగుతోందని ఆరోపించారు. కనీస సన్నద్ధత, తగినంత ప్రణాళిక, స్పష్టమైన సమాచారం లేకుండా ఎన్నికల సంఘం అధికారులు, పౌరులపై ఎస్ఐఆర్ రుద్దుతోందన్నారు. బూత్ స్థాయి అధికారులు పని వేళల్లో ఓటర్లను కలవడం అసాధ్యమని, ఈ కసరత్తు అత్యంత బలహీన ప్రాతిపదికన సాగుతోందనడానికి ఇది నిదర్శనమని మమత తెలిపారు. ఎస్ఐఆర్‌లో పాల్గొంటున్న అధికారులు అసాధారణ పని ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఈ లేఖపై భాజపా స్పందించింది. మోసపూరితంగా సృష్టించుకున్న ఓటు బ్యాంకును కాపాడుకోవడానికే మమత ఆరాట పడుతున్నారని, నాటకీయతకు దిగుతున్నారని దుయ్యబట్టింది.

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

మొదటి పేజీ తరువాయి

అక్కడి నుంచి ఆలయం వద్దకు చేరుకున్న రాష్ట్రపతిని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఆలయ మర్యాదలతో ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించిన అనంతరం ఆమె స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్రపతి వెంట రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఉన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆమెకు వేదాశీర్వచనం అందించారు. ఛైర్మన్, ఈవో స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, టీటీడీ 2026 క్యాలెండర్, డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకి దేవి, భాను ప్రకాష్ రెడ్డి, సివిఎస్‌వో మురళీకృష్ణ, కలెక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఐదేళ్లూ ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్యే..

మొదటి పేజీ తరువాయి

అది వారు హక్కు కూడా..! అధిష్ఠానం వద్దకు వెళ్లొద్దని మేం వారిని ఆపలేం కదా..! ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని సీఎం చెప్పారు. ఆయనకు మేమంతా అభినందనలు తెలియజేస్తున్నాం. ఆయనతో కలిసి పనిచేస్తాం. సీఎం అయినా.. నేనైనా పదే పదే చెప్పేది ఒక్కటే.. హైకమాండ్ ఆదేశాలకు మేం కట్టుబడి ఉంటాం” అని డీకే శివకుమార్ తన పోస్టులో రాసుకొచ్చారు.

**మళ్లీ మాదే అధికారం!**

2023లో జరిగిన కర్ణాటక విధానసభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్.. గద్దెనెక్కిన నాటి నుంచీ రెండున్నరేళ్ల తర్వాత అధికార పంపిణీ ఉంటుందని ప్రచారంలో ఉంది. గురువారంతో సిద్ధరామయ్య నేతృత్వంలోని సర్కారుకు రెండున్నరేళ్లు నిండాయి. దీంతో రాజకీయం వేడెక్కింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మద్దతుదారులు ఒక్కొక్కరుగా దిల్లీకి వెళ్లడంతో ఈ ప్రచారం మరింత జోరందుకుంది. సీఎంగా శివకుమార్‌ను పగ్గాలు ఇవ్వాలని ఆయన మద్దతుదారులు హైకమాండ్‌ను అభ్యర్థించినట్లు కూడా వార్తలు వచ్చాయి.

అయితే, అధికార పంపిణీ అంశాన్ని మొదటి నుంచీ తోసిపుచ్చుతున్న సిద్ధరామయ్య.. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. ఎమ్మెల్యేల్లో అత్యధికుల మద్దతు తనకే ఉందని అన్నారు. ఈ క్రమంలోనే ఇటీవల దిల్లీ వెళ్లిన సిద్ధరామయ్య.. లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలతో వేర్వేరుగా సమావేశమై మంత్రివర్గ విస్తరణకు అవకాశం ఇవ్వాలని కోరారు. క్యాబినెట్‌లో మార్పులు చేస్తే అసంతృప్తులను బుజ్జగించొచ్చని సీఎం భావించారు. ఇందుకు హైకమాండ్ నుంచి కూడా అంగీకారం లభించినట్లు సమాచారం.

## క్రేన్ కూలి టీచర్ మృతి..

## హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలంలోని రాజానగరం ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఉపాధ్యాయురాలు దుర్మరణం చెందారు. పాఠశాల ఆవరణలో కళావేదిక నిర్మాణం జరుగుతోంది. దీనికి శ్లాబ్ వేసేందుకు క్రేన్ సాయంతో సామగ్రి పైభాగానికి తరలిస్తున్నారు. ఇదే సమయంలో క్రేన్ కూలి.. పాఠశాల లోపలికి వెళ్తున్న ఆంగ్ల ఉపాధ్యాయురాలు జోష్నా భాయ్(45)పై సామగ్రి పడింది. గాయపడిన ఆమెను హుటాహుటిన తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలోనే ఆమె మృతి చెందారు.

## మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

అమరావతి: టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.

# జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి..

**- జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు, అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులివ్వాలి**
**- హైదరాబాద్ అదనపు కలెక్టర్ కు హెచ్ యూజే - టీడబ్ల్యూజేఎఫ్ వినతి**
**- త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తాం**
**- అడ్ హక్ కమిటీ కన్వీనర్ పిల్లి రాంచందర్,టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య**

రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూజే - టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జర్నలిస్ట్ ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హెచ్ యూజే ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ అదనపు కలెక్టర్ కదిరవన్ పలనిని టిడబ్ల్యూజేఎఫ్ అడ్ హక్ కమిటీ కన్వీనర్ పిల్లి రాంచందర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య, హెచ్ యూజే కార్యదర్శి బి జగదీశ్వర్ నేతృత్వంలో కలిసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలపై చర్చించారు.అనంతరం మీడియాతో రాంచందర్, బసవ పున్నయ్య మాట్లాడుతూ.. జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఇందుకోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని సూచించారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువును మూడు నెలలకోసారి పొడగించడం సరైంది కాదని అన్నారు. స్టిక్కర్ విధానం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అర్హులైన జర్నలిస్ట్ లకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను ఇవ్వాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి కొత్త కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జర్నలిస్ట్ లకు దాదాపు 40 వేల హెల్త్ కార్డులు ఉన్నాయని వివరించారు. వాటిని కార్పొరేట్, ప్రయివేటు ఆసుపత్రులు అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో కేవలం నిమ్స్ ఆస్పత్రిలో మాత్రమే పాక్షికంగా పనిచేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు సర్కారు కొత్త విధానం



తేచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని, అదే విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. కంట్రీబ్యూషన్ మాత్రం ప్రభుత్వమే భరించాలని సూచించారు. జర్నలిస్టుల పై ఇటీవల దాడులు పెరిగాయని, వాటి నిరోధానికి వెంటనే రాష్ట్ర, జిల్లా స్థాయిలో పోలీస్, న్యాయ, రెవెన్యూ, సమాచార, జీఏడీ శాఖలతో కలిపి హైపవర్ కమిటీలను నియమించాలని విజ్ఞప్తి చేశారు. కార్మిక శాఖ పరిధిలో ఉన్న త్రైపాక్షిక కమిటీలను ప్రకటించి, సమావేశాలు ఏర్పాటు చేసి జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్ట్ ల సమస్యలపై నివేదిస్తామని చెప్పారు. పాత్రికేయుల అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా హెచ్ యూజే-టీడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమం లో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగ రఘు, మాణిక్ ప్రభు, రాష్ట్ర కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, కోశాధికారి బి రాజశేఖర్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చిట్యాల మధుకర్, ఉపాధ్యక్షులు బి కాలేబ్, జి రేణయ్య, సంయుక్త కార్యదర్శులు వంగాల రమేష్, కే నర్సింహా, కార్యవర్గ సభ్యులు శ్రీధర్ మురహరి, కే వెంకటస్వామి, టీ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మారావు గౌడ్ను కలిసిన గురుద్వారా సాహెబ్ ప్రభంధాక్ కమిటీ సభ్యులు



**ఇది కద నిజం:**
సితాఫలమండీ గురుద్వారా సాహెబ్ ప్రభంధాక్ కమిటీ సభ్యులు శుక్రవారం సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తో సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ నెల 25వ తేదిన నిర్వహించే గురు తేజ్ బహదూర్ జయంతి బైసఖి ఉత్సవాల్లో ముఖ్య అతిధిగా పాల్గొనాలని ఆయనను ఆహ్వానించారు. వారికి పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా కృత్ఞతలు తెలిపారు. సిక్కుల కార్యకలాపాల్లో తాము భాగ స్వామ్యమవుతూ వారిని ప్రోత్సహిస్తున్నామని పద్మారావు గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ్ నేత రామేశ్వర్ గౌడ్ తో పాటు గురు ద్వారా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్ సింగ్, రంజీత్ సింగ్, పింకీ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటింటికీ చేర్చాం పేదలను ఆదుకొనేందుకు నిరంతరం శ్రమిస్తాం : ఎం ఎల్ ఏ పద్మారావు గౌడ్

**ఇది కద నిజం, సికింద్రాబాద్ :**
సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి ఇంటికీ తమ వంతు సహకారాన్ని అందించేందుకు కృషిచేస్తున్నామని సికింద్రాబాద్ ఎం ఎల్ ఏ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 22 మంది లబ్దిదారులకు




ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన రూ.సుమారు 8 లక్షల మేరకు విలువజేసే చెక్కులను శుక్రవారం సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతున్నామని, ప్రజలు తమ సమస్యలకు తమ కార్యాలయాన్ని సంప్రదించ వచ్చునని అన్నారు. పేదలకు వైద్య సేవలు అందించేందుకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని తెలిపారు. కార్పొరేటర్లు సామల హేమ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, కంది శైలజ, రాసురి సునీత, బీ.ఆర్.ఎస్. యువ నేత తీగుల్ల రామేశ్వర్ గౌడ్, అధికారులు, నేతలు పాల్గొన్నారు.

# వార్త కేవలం అక్షరాలు కాదు..ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న వంతెన: ప్రకాష్ గౌడ్,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 'ఇది కద నిజం' లోగోను ఆవిష్కరించారు.**

**ఇది కద నిజం, రాజేంద్రనగర్:**
ప్రజా సమస్యలను వెలికి తీస్తూ, పాలకులకు ప్రజల నాడి తెలియజేసే దిశగా ముందుకు సాగుతున్న "ఇది కద నిజం" దినపత్రిక నూతన లోగోను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, నిజం చెప్పే ధైర్యమే




జర్నలిజం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని పేర్కొన్నారు. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రజల ఆవేదనలు, ప్రభుత్వ పథకాల అమలు స్థాయిని నిజాయితీగా ప్రజల ముందుకు తీసుకురావడంలో మీడియాలో బాధ్యత మరింత పెరిగిందన్నారు. "వార్త కేవలం అక్షరాలు కాదు%ౌ% ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న వంతెన. ప్రజల గొంతును వినిపించడం, అన్యాయాల్ని బయటపెట్టడం, అభివృద్ధి కార్యకలాపాలపై అవగాహన కల్పించడం ఇవన్నీ ఒక సమర్థ మీడియా ప్రధాన బాధ్యతలు" అని ఆయన చెప్పారు.ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గ్రామాలు, వార్డులు, బస్తీలకు చేరేలా చేయడంలో మీడియా పాత్ర కీలకమని, అదే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, స్థానిక సమస్యలు, లోపాలు, అక్రమాలు ఎక్కడ ఉన్నా వాటిని నిర్భయంగా బయటపెట్టే ధైర్యం పత్రికలకు అవసరమన్నారు."నిజం చెప్పే జర్నలిజం మాత్రమే ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తుంది. ఒత్తిళ్లు, పీడనలు, ప్రభావాలకు లొంగని పత్రికలే ప్రజల విశ్వాసాన్ని గెలుస్తాయి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా దినపత్రిక ప్రతినిధులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇది కద నిజం దినపత్రిక లోగోను ఆవిష్కరించిన మల్లారెడ్డి,బీజేపీ నేత

**ఇది కద నిజం,అత్తాపూర్:**
మీడియా ప్రజలకు నిజాయితీతో కూడిన నాణ్యమైన వార్తలను అందించడం అత్యంత బాధ్యతగా భావించాలని చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ ఎన్. మల్లారెడ్డి అన్నారు. అత్తాపూర్ బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక




కార్యక్రమంలో "ఇది కద నిజం" దినపత్రిక నూతన లోగోను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సమాచారానికి ఉన్న ప్రభావం ఎంతో విస్తృతమైందని, ఒక వార్త ప్రజల ఆలోచనలను మార్చే సామర్థ్యం కలిగి ఉంటుందని తెలిపారు. అలాంటి ప్రభావవంతమైన మాధ్యమాలను సమాజ ప్రయోజన దృష్ట్యా ఉపయోగించే బాధ్యత ప్రతి మీడియా సంస్థపై ఉందని సూచించారు.టెక్నాలజీ విస్తరణతో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వేగంగా వ్యాపిస్తున్న ఈ సమయంలో బాధ్యతాయుతమైన జర్నలిజం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. "ప్రజలకు పరిశుద్ధమైన, స్పష్టమైన సమాచారం అందించే లక్ష్యంతో ముందుకు వస్తున్న 'ఇది కద నిజం' పత్రికలాంటి మీడియా సంస్థలను అభినందించాలి. ఇలాంటి వేదికలు ప్రజలలో విశ్వసనీయతను పెంపొందిస్తాయి" అని మల్లారెడ్డి అన్నారు.
లోగో ఆవిష్కరణ అనంతరం పత్రిక వ్యవస్థాపకులు మాట్లాడుతూపత్రిక పూర్తిగా ప్రజా ఆధారంగా పని చేస్తుందని, స్థానిక సమస్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలపై నిష్పాక్షిక వార్తలు, విశ్లేషణలు అందించే దిశగా తమ లక్ష్యాలను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. పారదర్శక వార్తల జాలిని నిర్మించి, నిజమైన సమాచారాన్ని ప్రజల వరకు చేరవేయడం తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు బల్దియా బిగ్ షాక్

**హైదరాబాద్, నవంబర్ 21:**
అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు బల్దియా బిగ్షాక్ ఇచ్చింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజుకు సంబంధించి రెండు స్టూడియోలకు జీహెచ్ఎంసీ నోటీసులు జారీ చేసింది. ఈ రెండు




స్టూడియోలు ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువ చెల్లిస్తున్నట్లు బల్దియా గుర్తించింది. అలాగే వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా పన్నుల ఎగవేతకు పాల్పడినట్లు బయటపడింది. దీంతో పూర్తి స్తాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ రెండు స్టూడియోలకు జీహెచ్ఎంసీ అధికారులు నోటీసులు పంపారు.
కాగా.. అన్నపూర్ణ స్టూడియో రూ. 11.52 లక్షలు ఫీజు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ. 49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు తేలింది. అలాగే రూ. 1.92 లక్షలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం రూ. 1900 మాత్రమే చెల్లిస్తున్నట్లు జీహెచ్ఎంసీ సర్కిల్ 18 అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు.

# అంతర్రాష్ట్ర నకిలీ నోట్ల ముఠా సభ్యుల్లో ఒకరిపై పీడీ యాక్ట్?

**ఇది కద నిజం, జిల్లా ప్రతినిధి నంబర్ 21:**
నమోదు చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర .తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి పట్టణంలోని ఓ వైన్ షాప్?లో రెండు నకిలీ 500 నోట్లు వినియోగించిన ఘటనపై మేకల అఖిల్ గతంలో ఫిర్యాదు చేశారు. దీంతో కేసును దర్యాప్తు చేసిన జిల్లా పోలీసులు.. తెలంగాణ, వెస్ట్ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించారు. మొత్తం 8 మంది నిందితులను అక్టోబర్ 11న అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.మధ్యప్రదేశ్?కు చెందిన ప్రధాన నిందితుడు కరెన్సీ కాట్ని అలియాస్? లఖన్ కుమార్ దుబేపై కామారెడ్డి, కోల్కతాలో కూడా కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం ఇతను



నిజామాబాద్ సెంట్రల్ జైలులో ఉండగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ .జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను కామారెడ్డి టౌన్ సీఐ నరహరి, హెడ్ కానిస్టేబుల్ నర్సింలు నిందితునికి అందజేశారు. ఫేక్ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, అనిశ్చితిని సృష్టిస్తూ, సమాజ అశాంతి నెలకొల్పుతున్న నేపథ్యంలో తిరిగి శాంతి భద్రతను పునరుద్ధరించాలనే ఉద్దేశ్యంతో పీడీ యాక్ట్ను అమలు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ చట్టం ప్రకారం నిందితుడు ఒక ఏడాది వరకు నిర్బంధంలో ఉండే అవకాశం ఉందన్నారు. అమాయక ప్రజలను మోసం చేసి, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అక్రమంగా డబ్బులు సంపాదించేలా తరచూ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో అస్థిరత, భయం సృష్టించే వారిని నిర్బంధించేందుకు పీడీ యాక్ట్ను అమలు చేస్తామన్నారు. నేరాలు మానుకుని బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని చెప్పారు

# రాష్ట్రంలో అరటి రైతులది అరణ్య రోదన.

- సిరులు కురిపించే పంట నేడు రైతన్న కంట కన్నీరు తెప్పిస్తుంది.
- అన్నదాతను అరటి పంట ముంచుతుంటే,
- రైతన్నల ఆక్రందన కూటమి ప్రభుత్వానికి పట్టక పోవడం సిగ్గుచేటు.
- టన్నుకు 28 వేల నుంచి వెయ్యికి పడిపోతే,
- రైతులు దుర్భర పరిస్థితి ఎదుర్కొంటుంటే,
- ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఉన్నట్లా ? లేనట్లా ?
- ఉద్యానవన శాఖ పని చేస్తుందా.. మొద్దు నిద్ర పోతుందా ?
- ఆరుగాలం కష్టించి పండించిన అరటి గెలలను ..
- పశువులకు మేతగా పడేస్తుంటే ఇక రాష్ట్రంలో ఎక్కడుంది రైతు సంక్షేమం ?
- లక్షల్లో పెట్టుబడికి వేలల్లో ఆదాయమైతే రైతు సుభిక్షంగా ఎలా ఉంటాడు ?
- అరటికి కిలో ధర రూ.1 పెట్టే కూటమి ప్రభుత్వం రైతన్నకు చేసింది దగానే.
- ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.
- అరటి రైతుల బాధలను వినండి.
- ధరల పతనంపై సమీక్ష జరపండి.

# హరిహర వీరమల్లులో రామాయణ ధర్మం



రామాయణంలోని రాముడు అయోధ్య నుంచి లంక చేరే మార్గంలో అనేక ప్రాంతాల్లో చేసిన మంచి పనులు "లాండ్ మార్క్" మువ్మెంట్స్‌గా నిలిచాయి. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన హరి హర వీర మల్లు చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయం సాధించింది. మొఘల్ పాలకులు హిందూ ఆలయాలను ఎలా ధ్వంసం చేశారనే నేపధ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. సినిమా కథతో పాటు పవన్ కళ్యాణ్ పాత్ర కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది. దర్శకుడు జ్యోతి కృష్ణ మాట్లాడుతూ, "వేద గ్రంథాలను ధ్వంసం చేసిన ఆ కాలంలో వీర మల్లు అన్నింటికీ ఎదురుతెచ్చాడు. ఆలయంలో పెరిగిన ఇతడు చిన్నప్పటి నుంచే వేదాలు, ధర్మాన్ని లోతుగా అధ్యయనం చేశాడు. వేద పండితుడిగా మారిన ఇతడు కాలక్రమేణా గొప్ప శక్తిగా ఎదిగాడు" అని వివరించారు. వాస్తు శాస్త్రంలోని ఐదు మూలకాలు.. భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం.. వీటి ప్రాముఖ్యతను వేదాల ద్వారా వీర మల్లు తన జీవన విధానంలో కలిపాడని దర్శకుడు వివరించారు. అతడి ప్రతిభ, ముందుగానే విషయాలను గ్రహించే సామర్థ్యం మరెవరికి ఉండదు. ఉదాహరణగా, కొండ ప్రాంతంలో గల్పాం ఖాన్‌ను ప్రమాదం నుంచి రక్షించడం, వర్షాభావంతో బాధపడుతున్న గ్రామంలో వరుణ యాగం చేయించి వర్షాన్ని తీసుకురావడం వంటి కీలక ఘట్టాలు సినిమాలో కనిపిస్తాయి. జంతువులపై ప్రేమ, అహింసకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం కూడా వీర మల్లుకు ప్రత్యేకత. రామాయణంలోని రాముడు అయోధ్య నుంచి లంక చేరే మార్గంలో అనేక ప్రాంతాల్లో చేసిన మంచి పనులు "లాండ్ మార్క్" మువ్మెంట్స్‌గా నిలిచాయి. చిత్రకూటం, పంచవటి, క్రౌంచ అరణ్యం, మతంగా ఆశ్రమం, ఋష్యమూక వంటి ప్రదేశాల్లో రాముడు చూపిన ధర్మాన్ని దర్శకుడు సినిమాలో వీర మల్లులో హైలెట్ చేశారు. గోల్కొండ నుంచి ఢిల్లీ వరకు వీర మల్లు చేసే యాత్రలో ఎదురైన సంఘటనలన్నీ వేద ధర్మాన్ని నిలబెట్టే విధంగా చూపారు. ఈ సినిమాను చూసినపుడు వీర మల్లును రాముడి యాత్రతో పోల్చుకోవచ్చు. అతడు చేసే ప్రయాణంలో ఎదురైన ప్రతి పరిణామం, చేసిన మంచి పనులు ధర్మానికి మార్గదర్శిగా నిలుస్తాయి. డైరెక్టర్ జ్యోతి కృష్ణ మైథాలజీ, చరిత్ర రెండింటినీ కలిపి కథను అద్భుతంగా నడిపించారు. ఔరంగజేబుతో చివరి ఘట్టంలో జరిగే ఘర్షణను ప్రకృతి సహాయంతో మలచారు. క్లైమాక్స్‌లో భారీ తుఫాను రావడం, కథను అద్భుతంగా ముగించడం ద్వారా దర్శకుడు పార్ట్ 2కి బలం ఇచ్చారు. ప్రేక్షకులకు సినిమా అనుభూతిని మెరుగుపరచేందుకు గ్రాఫిక్స్ అప్‌గ్రేడ్ చేశారు. అన్ని ప్రాంతాల్లోనూ బుకింగ్స్ బలంగా ఉండటంతో వీకెండ్ వసూళ్లు సినిమా హైప్‌ను పెంచుతున్నాయి. మొత్తానికి "హరి హర వీర మల్లు" చిత్రం సనాతన ధర్మాన్ని రామాయణం ద్వారా ప్రేరణగా తీసుకుని, పవన్ కళ్యాణ్ పాత్రలోని ధైర్యాన్ని, వేదాల విలువలను అందరికీ చేరువచేసింది. ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చిన చిత్రంగా నిలిచింది.

# బికినీ కంటే ఘాటుగా
# దివి స్టన్నింగ్ లుక్!



దివి కెరీర్ విషయానికి వస్తే, మోడలింగ్ ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ బ్యూటీ, బిగ్‌బాస్ షో ద్వారా మాస్ ఆడియెన్స్‌కి పరిచయమైంది. టాలీవుడ్‌లో గ్లామర్‌తో పాటు అటిట్యూడ్‌కి కూడా ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్న యంగ్ బ్యూటీ దివి వాద్య. బిగ్‌బాస్ షోతో పాపులర్ అయిన ఈ గ్లామరస్ బ్యూటీ ఆ తర్వాత సినిమాలు, ఫ్యాషన్ షోస్, వెబ్ కంటెంట్‌తో మంచి హైప్ తెచ్చుకుంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో దివి చేసే ఫోటోషూట్లు తరచూ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా బాలి ట్రిప్‌లో ఆమె వేసుకున్న గ్రీన్ డ్రెస్‌లో ఆమె పెట్టిన ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో హీటెక్కిస్తున్నాయి. గ్రీన్ మల్టీషేడెడ్ డిజైనర్ అవుట్‌ఫిట్‌లో దివి చేసిన ఈ ఫోటోషూట్ గ్లామర్, నేచురల్ వాతావరణం కలబోతగా ఆకట్టుకుంటోంది. ఫీల్డ్ బ్యాక్‌డ్రాప్ మధ్యలో ఆ డ్రెస్‌లో ఆమె చలాకీగా ఇచ్చిన పోజులు అందాన్ని ఓ కొత్త కోణంలో చూపిస్తున్నాయి. తళతళలాడే స్కిన్ టోన్, లాంగ్ హెయిర్, సింపుల్ మేకప్‌తో దివి ఇచ్చిన అటిట్యూడ్ కూడా ఈ లుక్స్‌కు హైలైట్ అయ్యింది. ఈ గ్లామరస్ లుక్ బికినీకి ఏమాత్రం తీసిపోనిది అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. దివి కెరీర్ విషయానికి వస్తే, మోడలింగ్ ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఈ బ్యూటీ, బిగ్‌బాస్ షో ద్వారా మాస్ ఆడియెన్స్‌కి పరిచయమైంది. ఆ తర్వాత 'ఎటిఎం', 'రుద్రంగి' వంటి సినిమాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసింది. అయితే ఆమె అందానికి టాలీవుడ్‌లో ఇంకా అంతగా క్లిక్కయ్యే రోల్స్ రాలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ రెట్టింపైపోతోంది. ఈ మధ్యకాలంలో దివి ఓటీటీ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడ కొన్ని వెబ్ షోస్, షార్ట్ ఫిలిమ్స్‌లో నటిస్తోంది. ట్రెడిషనల్ నుండి ట్రెండీ ఫ్యాషన్ వరకూ ఆమె ఫోటోషూట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గ్లామర్‌తో పాటు క్యారెక్టర్ నెరేటివ్ ఉన్న పాత్రలపై దివి ఆసక్తిగా ఉంది. తనను నటిగా నిరూపించుకోవాలన్న ఆతృత ఆమె పనితనంలో స్పష్టంగా కనిపిస్తోంది.

# కింగ్‌డమ్ ట్రైలర్ డిలే.. అసలేం జరుగుతోంది?




ఇక కింగ్ డమ్ సినిమా గురించి నాగవంశీ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ రెండున్నరేళ్ల కష్టమిది. గౌతమ్ ఐదేళ్లు కష్టపడి రాసిన కథ. రెండున్నరేళ్లుగా సినిమా నిర్మాణంలో ఉంది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన కింగ్ డమ్ ఈనెల 31న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న సంగతి తెలిసిందే. ఈ శనివారం సాయంత్రం తిరుపతిలో ట్రైలర్ లాంచ్ వేడుకలో చిత్రబృందం పాల్గొంది. అయితే ఈ వేదిక వద్ద ఉన్న వారికి మాత్రమే ట్రైలర్ ని వీక్షించే అవకాశం లభించింది. ఇంకా ట్రైలర్ యూట్యూబ్ లో విడుదల కాలేదు. ట్రైలర్ రిలీజ్ ఆలస్యమైంది. దీంతో యూట్యూబ్ లో ట్రైలర్ కోసం వెతికిన వారికి అది కనిపించకపోవడం గందరగోళానికి దారి తీసింది. అయితే ఈ డిలేకు కారణం కింగ్ డమ్ ప్రచార వేదికపైకి వచ్చిన నిర్మాత నాగవంశీ వెల్లడించారు. చెన్నైలో పని ఇంకా పూర్తి కాలేదు... ట్రైలర్ ఇంకో అర్ధగంటలో యూట్యూబ్ లో లోడ్ అవుతుందని ఆయన చెప్పారు. ఇక కింగ్ డమ్ సినిమా గురించి నాగవంశీ వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ రెండున్నరేళ్ల కష్టమిది. గౌతమ్ ఐదేళ్లు కష్టపడి రాసిన కథ. రెండున్నరేళ్లుగా సినిమా నిర్మాణంలో ఉంది. కచ్చితంగా తెలుగు ఆడియెన్ కి ఒక కొత్త రకమైన యాక్షన్ గ్యాంగ్ స్టర్ డ్రామాను అందిస్తున్నాము. మీరంతా థియటర్లకు వచ్చి ఆదరించండి. ట్రైలర్ లో కేవలం శాంపిల్ మాత్రమే చూపించాం. రౌడీ బోయ్ లో ఈ నాలుగైదేళ్లలో మిస్సయినది ఇప్పుడు చూస్తారు. అర్జున్ రెడ్డి కళ్లలో ఉన్నది ఈ సినిమాలో కనిపిస్తుంది! అని అన్నారు. గౌతమ్ నేను జాగ్రత్తగా ఉన్నాం. అన్నిటికీ మించి అతిగా జాగ్రత్త పడ్డ విజయ్ కి ఈసారి తప్పు దొర్లకూడదని ప్రయత్నించారని నాగవంశీ తెలిపారు. ఇండస్ట్రీ పరిస్థితి మీరు అనుకున్నంత బాలేదు. ఎక్కువగా జనం థియేటర్లకు వస్తేనే మేం మరిన్ని మంచి సినిమాలు తీయగలం. హిందీలో సైయారాలా హిట్టు పడాలి మనకు. 31జూలై మీరు కింగ్ డమ్ థియేటర్లకు వచ్చి ఊపు తెస్తారని ఆశిస్తున్నాను. సినిమా రిలీజ్ ముందు ప్రతిసారీ తిరుపతికి వచ్చి వెంకటేశుని ఆశీస్సులు తీసుకుంటాను. నా కింగ్ డమ్ పేరు తిరుపతి. ఇక్కడే ట్రైలర్ లాంచ్ చేయాలని విజయ్ నేను నిర్ణయించుకున్నామని అన్నారు. ఈ కర్యక్రమంలో విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ, అనిరుధ్ తదితరులు పాల్గొన్నారు.

# అటు వాన.. ఇటు నిహారిక గ్లామర్ జల్లులు



నిహారిక కొణిదెల తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న విషయం తెలిసిందే. మెగా ఫ్యామిలీ నుంచి వన్ అండ్ ఓన్లీ హీరోయిన్ గా వచ్చిన ఆమె.. స్పెషల్ ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. కొంత కాలం క్రితం.. భర్తతో విడాకులు తీసుకున్న నిహారిక కెరీర్ విషయంలో ఆచి తూచి అడుగులు వేస్తోంది. ఇండస్ట్రీలో మెల్లమెల్లగా బిజీగా అవుతుంది అమ్మడు.నిహారిక ఇప్పటికే నిర్మాతగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పేరుతో ప్రొడక్షన్ హౌస్ స్థాపించగా.. గత ఏడాది కమిటీ కుర్రోళ్ళు మూవీతో మంచి హిట్ అందుకుంది. ఐదు కోట్ల బడ్జెట్ తో రూపొందిన ఆ మూవీ.. రూ.20 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. కామెడీ డ్రామా జోనర్ లో వచ్చిన ఆ సినిమా సాలిడ్ ప్రాఫిట్స్ అందించింది.ఆ తర్వాత ఇప్పుడు పలు సినిమాలు, వెబ్ సిరీస్ లను లైన్ లో పెడుతోంది. యంగ్ హీరో సంగీత్ శోభన్ తో ఓ సినిమాను నిర్మిస్తున్న నిహారిక.. ఆ ప్రాజెక్ట్ లో నటిస్తోంది కూడా. పలు టీవీ షోల్లో నూ నిహారిక ఫుల్ గా సందడి చేస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియాలో బ్యూటీ చాలా యాక్టివ్ అనే చెప్పాలి.ఎప్పటికప్పుడు కొత్త కొత్త పోస్టులు పెట్టే నిహారిక.. క్రేజీ ఔట్ ఫిట్స్ లో ఫిక్స్ షేర్ చేస్తుంటుంది. డైలీ అప్డేట్స్ ఇస్తూ.. ఫాలోవర్స్ ను ఎంటర్టైన్ చేస్తుంటుంది. తాజాగా పోస్ట్ చేసిన వీడియో.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారింది. ఓ రేంజ్ లో చక్కర్లు కొడుతూ ఆకట్టుకుంటోంది.బ్లాక్ కలర్ శారీ.. స్లీవ్ లెస్ బ్లౌజ్ వేసుకున్న అమ్మడు.. వర్షంలో తడుస్తూ కనిపించింది. గొడుగు పట్టుకుని సందడి చేసిన నిహారిక.. గ్లామర్ షోతో ఫిదా చేసిందనే చెప్పాలి. కుర్రాళ్లను ఫుల్ గా ఆకట్టుకుంది. మ్యాజిక్, మాన్‌సూన్స్, మ్యాజిక్.. నన్ను ఈ వెర్షన్‌లో తయారు చేశాయంటూ రాసుకొచ్చింది.అయితే వీడియోను చూసిన నెటిజన్లు.. సూపర్ మేడమ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. షాక్ అవుతున్నట్లు చెబుతున్నారు. ఇదెప్పుడూ ఎక్స్పెక్ట్ చేయలేదని అంటున్నారు. అలా వీడియోను లైక్స్ చేస్తూ.. షేర్ చేస్తూ.. ట్రెండింగ్ లోకి తీసుకొచ్చేశారు. మరి మీరు కూడా ఆ వీడియో చూసేయండి.

# రానా నెక్ట్స్ బిగ్ థింగ్ ఏంటి..?



దగ్గుబాటి వారసుడు రానా ఎందుకో కెరీర్ లో వెనకపడ్డాడు. విరాటపర్వం తర్వాత రానా ఏదో రెండు సినిమాల్లో జస్ట్ క్యామియో రోల్ చేశాడు తప్ప 3 ఏళ్లుగా సోలో సినిమా చేయలేదు. దగ్గుబాటి వారసుడు రానా ఎందుకో కెరీర్ లో వెనకపడ్డాడు. విరాటపర్వం తర్వాత రానా ఏదో రెండు సినిమాల్లో జస్ట్ క్యామియో రోల్ చేశాడు తప్ప 3 ఏళ్లుగా సోలో సినిమా చేయలేదు. రానా ఎందుకు ఇలా చేస్తున్నాడని దగ్గుబాటి ఫ్యాన్స్ ఆలోచిస్తున్నారు. ప్రస్తుతం రానా దుల్కర్ సల్మాన్ తో కలిసి కాంత సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా పీరియాడికల్ స్టోరీగా వస్తుంది. ఆ మూవీతో పాటు సుధ కొంగర పరాశక్తి కూడా ఉంది. శివ కార్తికేయన్ హీరోగా వస్తున్న సినిమాలో రానా ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడట. ఐతే రానాకి సోలో సినిమాలు దొరకట్లేదా ఎందుకు ఇలా వేరే హీరోల సినిమాల్లో చేస్తున్నాడని ఫ్యాన్స్ అంటున్నారు. కెరీర్ మొదటి నుంచి ఇమేజ్ చట్రంలో ఇరుక్కు పోకుండా అన్ని పాత్రలు చేయగల యాక్టర్ గా పేరు తెచ్చుకోవాలని అనుకున్నాడు రానా. కెరీర్ ని కూడా అలానే ప్లాన్ చేసుకుంటూ వచ్చాడు. మధ్యలో కమర్షియల్ సినిమాలు కూడా ట్రై చేశాడు కానీ అవి సరైన ఫలితం ఇవ్వలేదు. అందుకే మళ్లీ తన పాత పంథాలోనే వెళ్తున్నాడు రానా. రానా సినిమాలో నటించాడంటే సంథింగ్ స్పెషల్ అని అనిపించుకోవాలని ఉంటుంది. అందుకే అతను రెగ్యులర్ కమర్షియల్ సినిమాల జోలికి వెళ్లడు. ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాల్లో కూడా తానొక హీరో అన్నట్టుగా కాకుండా ఒక పాత్రగా చేస్తున్నాడు రానా. ఐతే ఫ్యాన్స్ నుంచి వచ్చిన రిక్వెస్ట్ లను సీరియస్ గా తీసుకున్న రానా ఇక మీదట సోలో సినిమాలు చేయాలని నిర్ణయించుకున్నాడట. రానా ఇప్పటికే ఆ ప్రయత్నాల్లో ఉన్నాడట. కాంత, పరాశక్తి పూర్తైన తర్వాత ఆ సినిమాలు మొదలవుతాయి. ఐతే రానా కొన్నాళ్లుగా హిరణ్య కశ్యప సినిమా చేయాలని చూస్తున్నాడు. కానీ అది ఇంకా మెటీరియలైజ్ అవ్వలేదు. మరోపక్క లీడర్ 2 చేయాలని ఉన్నా శేఖర్ కమ్ముల కథ రెడీ చేయడం కష్టంగా ఉంది. ఈ క్రమంలో రానా సోలో సినిమాలు చేయాలంటే కాస్త టైం పట్టేలా ఉంది. ఐతే నెక్స్ట్ ఇయర్ మాత్రం రానా సోలో సినిమాల మీదే స్పెషల్ ఫోకస్ చేయాలని అనుకుంటున్నాడట. రానా కెరీర్ లో నెక్స్ట్ బిగ్ థింగ్ ఏదవుతుందా అన్నది చూడాలి. రానా మాత్రం తన ప్రయత్న లోపం లేకుండా తన బెస్ట్ ఇవ్వాలని చూస్తున్నాడు.

# బాత్ టబ్ లో యంగ్ హీరోయిన్.. కిల్లర్ లుక్స్!



లేటెస్ట్ గా సోషల్ మీడియాలో యంగ్ యాక్ట్రెస్ దేవియాని శర్మ పోస్ట్ చేసిన ఫోటోషూట్ పిక్స్ నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. లేటెస్ట్ గా సోషల్ మీడియాలో యంగ్ యాక్ట్రెస్ దేవియాని శర్మ పోస్ట్ చేసిన ఫోటోషూట్ పిక్స్ నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. బాత్‌టబ్‌లో హై లెవెల్ లో గ్లామర్ ను హైలెట్ చేస్తూ ఇచ్చిన ఫోజులు అభిమానుల మతి పోగొడుతున్నాయి. సిల్వర్ షైనీ డ్రెస్‌లో మెరిసిపోతూ కెమెరా ముందు ఇచ్చిన లుక్స్ నెట్టింట్లో ట్రెండింగ్ అవుతున్నాయి. 'సాఫ్ట్ కర్వ్స్, షార్ప్ మైండ్.. బుల్‌షిట్‌కి టాలరెన్స్ లేదు' అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్‌కి యువత రిప్లైలు మీద రిప్లైలు ఇస్తున్నారు. ఈ ఫోటోషూట్‌లో దేవియాని శర్మ ధరించిన మినీ డ్రెస్సు, ఆమె మేకప్, హెయిర్ స్టైల్ అన్నీ కలిపి లుక్‌ను అసాధారణంగా మార్చేశాయి. టబ్‌లో కూర్చొని ఇచ్చిన ప్రొఫైల్ షాట్లు, క్లోజప్ పిక్స్ లో ఆమె ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే ఆమె స్టైల్ అనుభవాన్ని ఫీలవుతుంది. సింపుల్ డ్రెస్‌లోనే గ్లామర్ ను హై లైట్ చేసి ట్రెండింగ్ అవ్వడం ద్వారా దేవియాని తన ఫ్యాషన్ సెన్స్‌ను మరోసారి ప్రూవ్ చేసింది. బ్యాక్‌టుబ్యాక్ ఫోటోషూట్‌లతో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే దివ్యాని, ఇటీవలి కాలంలో సౌత్ ఇండియన్ వెబ్ సిరీస్‌లలో, తక్కువ బడ్జెట్ సినిమాల్లో కనిపించింది. రొమాంటిక్ అనే సినిమాతో పాటు షైతాన్, సేవ్ ది టైగర్స్ వంటి వెబ్ సీరీస్ లు చేసింది. అయితే ఇప్పటి వరకు ఆమెకు మంచి కమర్షియల్ బ్రేక్ రావడం లేదు. కానీ తన గ్లామర్ ప్రెజెన్స్, సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ చూస్తే.. త్వరలో టాలీవుడ్‌లో ఒక బిగ్ ఛాన్స్ రావడం ఖాయమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దేవియాని కెరీర్‌ను చూస్తే, మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఈ భామకు ఫిట్‌నెస్, స్టైలింగ్, ఫోటో ఏంగిల్స్‌లో మంచి అవగాహన ఉంది. అలానే ఆమె గ్లామర్‌కు తగ్గట్టే బోల్డ్ క్యాప్షన్లు పెట్టడం ద్వారా సోషల్ మీడియాలో తానేంటో చూపిస్తోంది. దీంతో నెట్టింట యువత మాత్రమే కాదు.. ఫ్యాషన్ ఫొటోగ్రాఫర్లు, డిజైనర్లు కూడా ఆమె ఫోటోషూట్స్ పై ఆసక్తిగా స్పందిస్తున్నారు.